క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 7 నుంచి 12 గంటల వరకు కోర్టు, కలెక్టర్ బంగ్లా, స్కాట్ హాల్, ప్రకాశం బజార్, జెడ్పీ, రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ డి.శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో సివిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులు బోధించేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కవిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్, బీఈడీ అర్హతగల వారు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు జ్యూస్ అందజేత

మర్రిగూడ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న సుమారు 2500 మంది విద్యార్థులకు దాదాపు రూ.2.50 లక్షల విలువగల జ్యూస్‌ను యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్, అంజి, రఘు, రమేష్, శ్రీశైలం, మారి, శేఖర్, దశరథ్, మోహన్, శ్రీకాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి 2770 దరఖాస్తులు

మునుగోడు : గృహలక్ష్మి పథకానికి మండల వ్యాప్తంగా మొత్తం 2770 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ ఎస్. నరేష్ తెలిపారు. దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు గురువారం నుంచి రెవెన్యూ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరించేలా టీమ్‌లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. విచారణ అనంతరం నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని అన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

మునుగోడు : మండలంలోని ఇప్పర్తి గ్రామంలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు నిధులు నుంచి మంజూరుచేసిన రూ. 2 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను బుధవారం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాతశ్రీను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వారిజాల రాంబాబు, పంచాయతీ కార్యదర్శి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్మికుడికి గవర్నర్ సత్కారం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీ శానిటేషన్ కార్మికుడు కొండా శంకర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళి సై సత్కరించారు. పారిశుద్ధ్య పనుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగిని గుర్తించాలని రాజ్‌భవన్ నుంచి సమాచారం రావడంతో మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి పట్టణంలోని 20వ వార్డులో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగి కొండా శంకర్ పేరు ప్రతిపాదించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాలిటీల్లో ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులను రాజ్‌భవన్‌కు గవర్నర్ పిలిపించుకుని వారితో కలిసి భోజనం చేశారు. పారిశుద్ధ్య వివరాలు, పట్టణాల గురించి గవర్నర్ అడిగి తెలుసుకున్నారని శంకర్ తెలిపారు.

'దైద రవీందర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి'

చిట్యాల : నకిరేకల్ శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్‌ను ప్రకటించాలని మండలంలోని వెలిమినేడు, బొంగోని చెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కోరారు. బుధవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రవీందర్ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. తీర్మాన పత్రాలను కాంగ్రెస్ పార్టీ పెద్దలకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో బొంగోనిచెర్వు సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డీసీసీ నాయకులు కొంపెల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, మేడి కృష్ణ, అందె రాములు, సత్తిరెడ్డి, జినుకుంట్ల నాగరాజు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

నకిరేకల్ : పాలెం గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అధికారులను ఆదేశించారు. మండలంలోని పాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, పల్లె ప్రకృతి వనంలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, శివ, గీతారాణి, రామకృష్ణ, సునిత, మంగమ్మ, అశోక్‌రెడ్డి, లింగారెడ్డి, నాగయ్య, గోవర్ధన్, సంతోష్, లెనిన్, నరేష్, ఉదయ్, శివ, సైదులు, ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కలవరపెడుతున్న 'కళ్ల కలక'

- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు
- గ్రామాల్లో నిత్యం పదుల సంఖ్యలో కేసుల నమోదు



మర్రిగూడ పెట్రోల్ బంక్‌లో అద్దాలు పెట్టుకుని విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది

మర్రిగూడ : వర్షాకాలం మొదలైందంటే సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలుతుంటాయి. దానికితోడు ప్రస్తుతం కళ్ల కలకలు అడినో వైరస్ వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలు, 23 ఆవాస గ్రామాల్లో 30వేల పైచిలుకు జనాభా ఉన్నారు. ఏ గ్రామంలో చూసినా పదుల సంఖ్యలో కళ్ల కలక వ్యాధి కేసులు నమోదు కావడంతో ఇతరులు వారిని సంప్రదించేందుకు సంకోచిస్తున్నారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీ పరిధిలో 7 ఉప కేంద్రాలు ఉన్నాయి. క్లస్టర్ల కేంద్రంలోపాటు దాని పరిధిలోని సబ్ సెంటర్లకు కళ్ల కలక వ్యాధి సోకి వచ్చే వారి సంఖ్య నిత్యం 20కు పైగానే ఉంటోంది. ఈ నెల ఒకటో తారీకు నుంచి మండవ్యాప్తంగా కళ్ల కలక వ్యాధి సోకినవారి సంఖ్య దాదాపు అధికారికంగా 186 పైనే దాటింది.

వ్యాధి లక్షణాలు

కంటి నుంచి నీరు కారడం, కనురెప్పలు వాపు ఉండడంతోపాటు కళ్లు ఎర్రగా ఉండి దురద, నొప్పి, మంట అధికమై వెలుతురు చూడలేకపోవడం, నిద్రించేటప్పుడు కనురెప్పలు పూర్తిగా అతుక్కుని పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధిని 2 నుంచి 5 రోజుల్లో నయం చేసుకోవచ్చు. అజాగ్రత్తగా వ్యవహరిస్తే అనర్థాలు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు.

నివారణ మార్గాలు..

ఇంటి చిట్కాలు పాటిస్తూ సొంత వైద్యానికి పూనుకోవద్దు. వెంటనే వైద్యులను సంప్రదించి మెడిసిన్ వాడాలి. కళ్ల కలక వ్యాధి సోకిన వారు వస్తువులను ప్రత్యేకంగా వాడాలి. వారు వాడిన వస్తువులు వాడితే కుటుంబ సభ్యులందరికి వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దుస్తులు, సబ్బు, ఇతర ఏ వస్తువులైనా వ్యాధి నయం అయ్యేంత వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోక తప్పదు. వైద్యుల సలహాలు లేకుండా మెడికల్ షాపుల్లో సంప్రదించి ఇతర మెడిసిన్, స్టెరాయిడ్స్ తీసుకుంటే అదనపు ఇబ్బందులు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హోటళ్లు, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రజలు, విద్యార్థులు సమూహాలుగా ఏర్పడితే వ్యాధి వ్యాప్తి తీవ్రమవుతుంది. ఇప్పటికే పలు పాఠశాలల్లో, హాస్టళ్లలో విద్యార్థులకు కళ్ల కలక వ్యాధి సోకి విశ్రాంతి తీసుకుంటున్నట్లు సమాచారం. వైద్యాధికారులు గ్రామాల్లో, పాఠశాలలు, హాస్టళ్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పించి కళ్ల కలక వ్యాధి దరిచేరకుండా సూచనలు చేయాలని గ్రామస్తులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

> **అవగాహన కల్పిస్తున్నాం**
>
> వైద్య సిబ్బంది గ్రామాల్లో ఎప్పటికప్పుడు కళ్ల కలకపై అవగాహన కల్పిస్తున్నారు. ఎవరికైనా అనుమానం అనిపిస్తే ఇంటి చిట్కాలను పాటించకుండా ఆస్పత్రికి వచ్చి వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి.
>
> –శంకర్‌నాయక్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్

కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



చిట్యాల : చెక్కులు అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నార్కట్‌పల్లి : శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : కుల సంఘాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాణి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి, నార్కట్‌పల్లి పట్టణంలో రూ.75లక్షల నిధులతో గౌడ, రజక, నాయీబ్రాహ్మణ, కుమ్మరి సంఘం భవనాలకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. అర్హులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, ఎస్‌ఆర్ జయలక్ష్మి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, గోసుల భద్రాచలం, మాదగోని అండాలునర్సింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

విమర్శలకు అభివృద్ధి పనులతోనే సమాధానం

చిట్యాల : రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలకు సీఎం కేసీఆర్ అభివృద్ధి పనులతో సమాధానం చెబుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాలలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న దోబీఘాట్ నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తోందన్నారు. కులవృత్తిదారుల సంక్షేమంతోపాటు వారి గౌరవాన్ని కాపాడేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలంతా కలిసి మద్దతుగా నిలిచి విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ రుణాల, ముస్లిం మైనార్టీ రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జమీరోద్దీన్, గ్రంథాలయ అధ్యక్షుడు దాసరి నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అవుల అయిలయ్య, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలి

నల్లగొండ టౌన్ : వైద్యం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ కూతురు మరణానికి కారణమైన వైద్యుడు డాక్టర్ పి.విఠల్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మృతురాలు కట్ట శివసాయి భవాని తండ్రి శాంతినగర్ నివాసి కట్ట వెంకటేశం ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. అనంతరం బుధవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన కూతురు అనారోగ్యానికి గురికావడంతో గత నెల 6వ తేదీన వైద్యం చేయించామన్నారు. జ్వరం తగ్గకపోవడంతో 7న తిరిగి డాక్టర్ వద్దకు వెళ్లడంతో డెంగ్యూ జ్వరమని మందులను ఇచ్చారన్నారు. 8వ తేదీన మందులు వికటించడంతో చర్మం ఊడిపోయి ఫిట్స్ వచ్చి పరిస్థితి విషమంగా మారిందన్నారు. డాక్టర్ సూచనమేరకు హైదరాబాద్‌కు తీసుకుపోయామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో 14న తన కూతురు మరణించిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయమై డాక్టర్ విఠల్‌బాబును వివరణ కోరగా సాయిభవాని విషయంలో తాను ఎక్కడా నిర్లక్ష్యం వహించలేదని, వైద్యం సక్రమంగానే చేశామన్నారు. తనపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని చట్టప్రకారం పోస్టుమార్టం చేస్తే అసలు విషయం తేలుతుందన్నారు.

ఫాగింగ్ మిషన్ బహూకరణ



ఫాగింగ్ మిషన్ అందిస్తున్న వెంకటయ్య

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామ బీఆర్‌ఎస్ నాయకుడు పనసం వెంకటయ్య గ్రామ పంచాయతీకి బుధవారం ఫాగింగ్ మిషన్ అందజేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ నూకల శంకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి రమేష్, లింగయ్య, నన్నెసాహెబ్, గోరెమియా పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం



దుప్పట్లు అందజేస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : అన్ని దానాల కంటే అన్నదానం మహాదానమని నల్లగొండ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం వైఎంసీఏ ఆధ్వర్యంలో స్థానిక అనాథాశ్రమంలో నిర్వహించిన అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, వైఎంసీఏ అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, చర్చి ప్రెసిడెంట్ కృపాకర్, టి.ఎలిషా, డాక్టర్ దేవరాజ్, సతీష్, చంద్రదాస్, విజయ; డానియల్, ఆశయ్య, పసల శౌరయ్య, మర్రి రాజు, ఆనంద్, ప్రకాష్, లింగస్వామి, జ్యోతి రామచంద్రయ్య పాల్గొన్నారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నకిరేకల్ : వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో క్రితం సాయి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, ప్రెసిడెంట్ శ్వేత, రమా, బండారు వేణు, ముప్పారం శ్రీను పాలవరపు శ్రీను, వెంకన్న, పవన్, భవాని తదితరులు ఉన్నారు.

ఓటింగ్ విధానంపై అవగాహన

కనగల్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎర్రమాద విఘ్నేశ్వర్ రెడ్డి, ఏపీఎం బత్తుల నరహరి అన్నారు. శుక్రవారం జి యడవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మదనాపురంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓటు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న విఘ్నేశ్వర్‌రెడ్డి

ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉండాలి



నూతన కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉండాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఐవీఎఫ్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేపాల బద్రాద్రిరాములు, ప్రధాన కార్యదర్శి నూనె కిశోర్ కుమార్, కోశాధికారి గోవిందు బాలరాజులతో ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొమిరిశెట్టి రమాదేవి, ప్రధాన కార్యదర్శి వందనపు జ్యోతి, కోశాధికారి వనామా శ్రీదేవిలతో రాష్ట్ర అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. యువజన విభాగం అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, కోశాధికారి మిరియాల మహేష్‌లతో రాష్ట్ర అధ్యక్షుడు కట్టా రవికుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి దైవాదీనం, కవితాదయాకర్, తాళ్లపల్లి రవి, ఓరుగంటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలి



అభివాదం చేస్తున్న సంఘం నాయకులు

చండూరు : చేనేత వృత్తిలో పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ అన్నారు. చండూరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం చేనేత పరిరక్షణ సేవా సమితి కన్వీనర్ రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో చేనేత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా చేనేత కార్మికులకు మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. చేనేత మిత్ర స్కీం కింద నూలుపై సబ్సిడీ, ప్రత్యేక పొదుపు పథకంతో నేతన్నకు చేయూత, చేనేత బీమా వంటి అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. చేనేత రుణమాఫీ, నేత కార్మికులకు పింఛన్, బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటు తదితర కార్యక్రమాలతో నేత కార్మికుల స్థితిగతులు మారాయన్నారు. గుంట మగ్గాల స్థానంలో ఫ్రేమ్ మగ్గాల కోసం ఒక మగ్గానికి రూ.36వేల చొప్పున అందిస్తానని సీఎం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు కర్నాటి వెంకటేశం, బొల్ల శివశంకర్, పున్న కైలాస్ నేత, కౌన్సిలర్లు కోడి వెంకన్న, చిలుకూరి రాధిక శ్రీనివాస్, గుంటి వెంకటేశం, మాజీ సర్పంచులు కలిమికొండ పారిజాత జనార్దన్, కోడి గిరిబాబు, జూలూరు ఆంజనేయులు, రాపోలు నారాయణ, తిరందాసు శ్రీనివాస్, గంజి యాదగిరి, గంజి వెంకటేశం, శేఖర్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


చెర్వుగట్టులో లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో గల శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం బుధవారం రాత్రి భక్తులతో కిక్కిరిసిపోయింది. అమావాస్య కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సాయంత్రం నుంచే ఆలయానికి విచ్చేశారు. అమావాస్య రాత్రి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సతీష్ శర్మ, సురేష్ శర్మ, శ్రీకాంత్ శర్మలు వేదమంత్రాలతో లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ నవీన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, వల్లూరి శంకర్ పాల్గొన్నారు.

స్నేహితులకు ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : పట్టణానికి చెందిన కర్రె లింగస్వామి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో అతడి వైద్య ఖర్చులకుగాను అతడితో చిట్యాలలోని జెడ్పీహెచ్ఎస్‌లో కలిసి చదువుకున్న 1996–97 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. బుధవారం వారు సేకరించిన రూ.47,300 ఆర్థిక సహాయాన్ని లింగస్వామికి అందజేశారు. అదేవిధంగా కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న మన్యం శంకర్‌కు ఐదు వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నారబోయిన శ్రీనివాస్, రుద్రవరం లింగస్వామి, పోకల కరుణాకర్, పీట్ల దుర్గయ్య, జిట్ట మల్లేశం, ఏనుగు రవీందర్‌రెడ్డి, రాధారపు వెంకన్న, ముబీన్, గోండ్ర మహేందర్ రెడ్డి, చేపూరి రవీందర్‌రెడ్డి, హరికుమార్, గండమల్ల శంకర్, వల్లపు నరేందర్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

మాడుగులపల్లి: మండలంలోని చెర్వుపల్లి గ్రామం నుంచి తిప్పర్తి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ఈ విషయాన్ని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులకు వెంటనే రూ. 2 లక్షలు అందజేశారు. బుధవారం జెడ్పీటీసీ సైదులు పనులను ప్రారంభించారు.

ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

నాంపల్లి : ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్ర శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఎదుట ఉపాధ్యాయులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గట్లమల్లేపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిని పస్నూర్ ప్రాథమిక పాఠశాలకు డీఈఓ సర్దుబాటు చేస్తే.. ఆ ఉపాధ్యాయురాలిని ఎంఈఓ అక్రమంగా వేములపల్లి మండలానికి పంపడం ఎంటని ప్రశ్నించారు. స్థానిక మండలం లేదా పక్క మండలంలో చేయాలన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ, జంపాల అనిల్‌కుమార్, కృష్ణయ్య, కృష్ణవేణి, మెహతాబ్, భాస్కర్, నరేష్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్స్ అందజేత

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాలలో మెరిట్ విద్యార్థులకు ఎం.ఆర్ ప్రసాద్ ఎంఏ.భవానీ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంఆర్. ప్రసాద్–ఎంఏ.భవానీ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్య కుమార్ ఎన్జీ కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టులో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, వైదేహి, బండి రాఘవరెడ్డి, ఫిజిక్స్ ఇన్‌చార్జ్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కృష్ణకౌండిన్య, సుబ్బారావు, లైబ్రేరియన్ ఏ.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి



నల్లగొండ టూటౌన్ : పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



చిట్యాల : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరెల్లి చంద్రశేఖర్, చింతా ముత్యాల్‌రావు, కాలం విజయేందర్‌రెడ్డి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, దాసోజు యాదగిరాచారి, ఐతరాజు సిద్ధు, పోతెపాక లింగస్వామి, పకీరు మోహన్‌రెడ్డి, అనిల్‌కుమార్, పెరిక మునికుమార్, గడ్డం మహేష్ పాల్గొన్నారు.

చిట్యాల : గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. గుండ్రాంపల్లిలో వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ పూలమాల వేసి నివాళులర్పించారు. గుండ్రాంపల్లిలో బూత్ అధ్యక్షుడు రాచకొండ నరేష్, గరిషే లింగస్వామి, నాయకులు పాపని వాసుదేవ్, గరిషే నరేష్, సోమగోని నర్సింహ, మైల పరమేష్, గంజి నర్సింహ, నీల నర్సింహ, పెద్దకాపర్తిలో వడ్డెపల్లి మురళి, మైల సత్తయ్య, మోర రాములు, తెల్సూరి నర్సింహ, మోర నగేష్, మర్రి హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి

కేతేపల్లి : ప్రైవేటు వాహనాల, లారీ డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధి ఏర్పాటుచేయాలని లారీ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చనగాని వెంకన్నగౌడ్ కోరారు. బుధవారం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు యజమాన్యాలు తక్కువ జీతాలు చెల్లిస్తుండడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. విధి నిర్వహణలో భాగంగా జరిగిన ప్రమాదాల్లో మృతి చెందిన డ్రైవర్ల కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. డ్రైవర్ల కుటుంబాలకు రూ.5లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డ్రైవర్ల యూనియన్ నాయకులు కొండ మల్లయ్య, కుంభం అంజయ్యగౌడ్, జాల శ్రీనివాస్‌రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమాచార్య సంకీర్తన



సంకీర్తనలు గానం చేస్తున్న కళాకారులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తనలు అలరించాయి. అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి 41 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 500 నెలల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం. పురుషోత్తమాచార్య, చకిలం వేణుగోపాలరావు, గాయకులు చకిలం శ్రీనివాస భరద్వాజ, గండెపల్లి సుమలత, రాపోలు రమణమ్మ, డి.పరిమళ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ సరోజన

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ చెవుగోని నాగరాజు కలిసి రూ.లక్ష విలువ గల చెక్కును హెచ్ఎం శంకరయ్యకు బుధవారం విరాళంగా అందజేశారు. సర్పంచ్ బెజవాడ సరోజనసైదులు మాట్లాడుతూ పాఠశాల పేరుతో కూడిన ఆర్చి, ఆడిటోరియం పైకప్పు నిర్మాణం, సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, ఉపాధ్యాయులు లాజరస్, రవిబాబు, బురహనోద్దీన్, రాధ, సంధ్య, హెస్సిబా, వీరయ్య, రవికుమార్, నాయకులు గోలి ప్రభాకర్, కొమ్ముకోటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

కేతేపల్లి : కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద వర్గాల ప్రజలకు, రైతులకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఇంటింటికీ పర్యటించి కాంగ్రెస్ పార్టీ హామీలు–ప్రగతికి సోపానాల ప్రచార కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. జి.రవీందర్‌రెడ్డి, ఎండీ.యూసుఫ్‌జానీ, నకిరెకంటి మంగమ్మ, అల్లి అంజన్‌యాదవ్, బయ్య ముత్తయ్య మట్టి ఆనంద్, చిన్నప్ప, జోజప్ప తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ ప్రభుత్వం వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యావర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లిలో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితబంధు, బీసీ బంధు అని మరోసారి ఎన్నికల ముందు దళితులను, బడుగు బలహీనవర్గాల ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓట్ల కోసం పెట్టే పథకాలు ఏవీ కూడా ముందుకు పోలేదని, కేసీఆర్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. బీజేపీ సర్కార్‌తోనే అవినీతి రహిత పాలన సాధ్యమని, బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బద్దం నగేష్, గురుజా సైదులు, కటకం శ్రీధర్, కత్తుల కృష్ణ, వంశీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరెల్లి చంద్రశేఖర్

ఆధునిక ధోబీఘాట్లు దేశానికే ఆదర్శం



మాట్లాడుతున్న కొండూరు సత్యనారాయణ

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో రజకుల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మిస్తున్న ఆధునిక ధోబీఘాట్లు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన రజక సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కో ధోబీఘాటు నిర్మాణానికి రూ. 2 కోట్లు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపాలిటీల్లో ధోబీఘాట్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తికాగా మూడు పట్టణాల్లో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో రజక సంఘాల జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు చెన్నయ్య, జిల్లా కన్వీనర్ పగిళ్ల సైదులు, ఎర్రబెల్లి దుర్గయ్య, అంజయ్య, సతీష్, వెంకటేశ్వర్లు, యాదమ్మ, నగేష్, వెంకన్న పాల్గొన్నారు.